# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 15 ఫిబ్రవరి 2025 | ■ 11 పేజీలు





## విధులను బహిష్కరించిన న్యాయవాదులు

■ రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తిపై దాడి ఘటనపై ఆగ్రహం ■ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



8లో

■ పేద కుటుంబాల్లో 'కల్తీ' కల్లుకల్లోలం..

■ బాసర కేంద్రంగా జోరుగా 'కల్తీ' దందా

■ గ్రామాల్లో ఏరులై పారుతున్న కల్తీ కల్లు

■ రసాయన పొడర్‌ను నీటిలో కలిపి వందల లీటర్ల కల్తీకల్లు తయారు చేస్తున్న ఘనులు..

■ గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు

■ మామూళ్ల మత్తులో అధికారులు

■ కల్లు దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ శాఖ అధికారుల నిఘా కరువు

# కల్లు కాదు.. కాలకూటం

నిర్మల్ జిల్లా బాసర కేంద్రంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొద్దంతా పని చేసి అలసిన కష్టజీవులు తమ అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అదనుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారులు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లుకు యువకులు, కూలీలు బానిసలవుతున్నారు. తెలిసీ తెలియని వయసులో కల్లు తాగడం అలవాటుకు చేసుకొని మత్తుకు బానిసలవుతున్నారు. గతంలో గ్రామాల్లో స్వచ్ఛమైన కల్లు లభించేది. ఇప్పుడు అంతటా కల్తీ కల్లే రాజ్యమేలుతోంది. దీనికి అలవాటు పడిన వారు మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారు. దీంతో చిన్న వయసులోనే మోకాళ్లు, కీళ్ల నొప్పులు, బుద్ధి మందగించడం, బీపీ, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఈ కల్తీ కల్లు దొరకని సమయంలో మానసికంగా కుంగిపోయి ఆసుపత్రుల పాలైన ఘటనలూ అనేకం ఉన్నాయి. కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ శాఖ 'మాములు'గానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



6లో

### స్థానిక ఎన్నికలకు నిర్వహణకు

## సన్నద్ధం కావాలి

■ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణా తరగతుల్లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం

స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జెడ్పీ సమావేశ మందిరంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగా ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్రపోషించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్ర్కూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి ప్రతిరోజు డైలీ రిపోర్టును పంపించాలని సూచించారు.

## పీఏసీఎస్ పాలకవర్గాల గడువు పెంపు



11

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల14తో పాలకవర్గాల గడువు ముగిసింది. దీంతో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీల మాదిరిగానే సొసైటీల్లోనూ ప్రత్యేకాధికారుల పాలనను అమలు చేస్తారనే చర్చ సాగింది. అయితే తమ పదవీకాలం పొడిగించాలంటూ రాష్ట్రంలోని డీసీసీబీ చైర్మన్లు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి విన్నవించారు. వారి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గాల పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డీసీసీబీ చైర్మన్లకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఉత్తర్వులు అందజేశారు.



7లో

### ప్రజారోగ్యంపై

## ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

■ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

■ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అధికారులకు ఆదేశం

■ లీకేజీలను మరమ్మతు చేయాలి..

## 615 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

11



### ప్రతిపక్షాల తప్పుడు

## ఆరోపణలు తిప్పికొట్టాలి



■ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

■ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

# 'పైలట్ ప్రజావాణి' విజయవంతం

**బహిరంగ విచారణ జిల్లాలో విజయవంతమైనట్లు కార్యక్రమ రాష్ట్ర స్థాయి బృందం సభ్యుల వెల్లడి**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్‌లో పైలెట్ ప్రజావాణి, ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ కార్యక్రమంపై రాష్ట్ర స్థాయి బృందం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లాలో జనవరి 27 నుండి ప్రారంభించిన ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ సెంటర్ (సమాచార మరియు సహాయ కేంద్రం) ద్వారా ప్రజావాణి కార్యక్రమం మండలంలో అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరణలో రెవిన్యూ, ఉపాధి హామీ, పెన్షన్, రేషన్ కార్డులు, తాగునీరు, విద్యుత్ సమస్యలపై దరఖాస్తులు ఆయా మండలాల్లో కార్యాలయ పనివేళల్లో అర్జీలను సమర్పణ కార్యక్రమంలో స్టేట్ టీమ్ రాజస్థాన్, జార్ఖండ్, బెంగుళూర్, హైదరాబాద్, యాదద్రి భువనగిరి, వికారాబాద్, తదితర ప్రాంతాల నుండి కిసాన్ మిత్ర, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్‌మెంట్, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, డిజిటల్ ఎంపవర్ ఫౌండేషన్, మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్, రైతు స్వరాజ్ వేదిక, సఫర్ ఇతర పౌర సమాజ సంస్థల నుండి 60 మందికి పైగా పౌర సమాజవాలంటీర్లు ఆదిలాబాద్‌కు వచ్చి జిల్లా పరిపాలనతో సహకరించడం జరిగింది. ఈ సందర్భంగా 17 పబ్లిక్ హియరింగ్‌లు 9 రోజుల వ్యవధిలో (ఫిబ్రవరి 6-14) షెడ్యూల్ రూపొందించి ప్రతి పబ్లిక్ హియరింగ్ లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సజావుగా నిర్వహించడం జరిగిందని, మూడువారాల స్వల్పవ్యవధిలో పైలెట్ జిల్లా పరిపాలన, పౌర సమాజ సంస్థలకు వారి ఫిర్యాదులను నమోదు చేయడంలో ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రజల ఫిర్యాదులను సకాలంలో నమోదు చేయడానికి పరిష్కరించడానికి పరిపాలనా యంత్రాంగం ఎంతో సహాయ సహకారాలు అందించారని, మండల స్థాయి పబ్లిక్ హియరింగ్‌కు ప్రజలు ఎంతో ఆసక్తితో హాజరవడం హర్షణీయం అని, మాకెంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, ప్రతి చోటా ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసాయని స్టేట్ టీమ్ కలెక్టర్‌కు వివరించారు. మండల స్థాయి ప్రజావాణిలో ముఖ్యంగా ప్రజాపాలన దరఖాస్తులు గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి 0-విద్యుత్ బిల్, రుణమాఫీ సమస్యలు, అటవీ హక్కుల సమస్యలు, రేషన్ పెన్షన్ డిలీట్ సమస్యలు పై మండల స్థాయిలో దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి కొన్ని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. దాదాపు 90 జీఆర్‌ఓలు ఈ ప్రక్రియలో నిమగ్నమై, విచారణకు ముందు ఫిర్యాదులను విచారించడం, విచారణలో ఫిర్యాదుదారుకు మధ్యంతర /లేదా తుది ప్రతిస్పందనను అందించడం తదనంతరం నమోదిత ఫిర్యాదులపై 30 రోజులలోపు వ్రాతపూర్వక చర్య తీసుకున్న నివేదికను అందించడం వంటి విధానాలపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ హర్ష, కిసాన్ మిత్ర టీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ అమరుల త్యాగాలను స్మరించుకోవాలి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

దేశ రక్షణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు ఆయన ఘన నివాళి సమర్పించారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని కార్గిల్ పార్కులో గల అమరవీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. దేశ ప్రజల హితం కోసం, ప్రజా రక్షణ కోసం జవాన్లు నిరంతరం సేవలు అందిస్తున్నారన్నారు.

## విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

**సిర్పూర్ (టి), ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ (టి) జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరిస్తున్నట్లు బార్ కౌన్సిల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా 9వ అదనపు కోర్టు మహిళా న్యాయమూర్తి హారీషపై నిందితుడు కిరణ్ సింగ్ చెప్పు విసిరినందుకు నిరసనగా విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గణపతి, న్యాయవాదులు రైస్ అహ్మద్, దయానంద్ సింగ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలంలోని బతుకమ్మ వాగు సమీపంలోని తాగునీటి ట్యాంక్‌తో పాటు బట్టిగూడ గ్రామంలోని తాగునీటి ట్యాంక్‌ను, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నిరంతరాయంగా శుద్ధమైన తాగునీటిని అందించాలని కోరారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పైప్ లైన్ల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో నిర్మాణం అవుతున్న తాగునీటి ట్యాంక్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ వేసవిలో ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శివాలయం క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలో శ్రీ అంగడీశ్వరస్వామి శివాలయం క్యాలెండర్లను శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. 27న జరగబోయే శివరాత్రి జాతరకు రావాలని పలువురు ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు దుర్గం మల్లేష్, దాస్తురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూల్దే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షార్చనలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**17న ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటాలి**



**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటి సెల్ఫీ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 17న ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో కేసీఆర్ ఆయురారోగ్యాలు కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రార్థనలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, నేరడిగొండ మండల కన్వీనర్ శివారెడ్డి, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలశక్తి కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన

**ముథోల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

శుక్రవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై, తదితర బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రత, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నిత్య జీవిత కార్యకలాపాల్లో భాగంగా బ్యాంకులో అందించు వివిధ సేవలు, బ్యాంకులో అందించు రుణాలు, రిజర్వు బ్యాంకు పని తీరు, అన్ని రకాల ఫారముల గురించి వివరాలను విద్యార్థులకు తెలిపారు. నేటి కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న తరుణంలో విద్యార్థులంతా సైబర్ భద్రతకు సంబంధించి అంశాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిరిచెల్మ మల్లన్న దేవాలయంలో మహాశివరాత్రి పాట చిత్రీకరణ



**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

లోక కళ్యాణం కోసం త్రిమూర్తుల్లో ఒకడు, లయకారకుడైన పరమశివుడు అనేక యుద్ధాలను చేసి రాక్షసులను సంహరించడమే కాకుండా అనేక మంది భక్తులను కాపాడాడు. ఇందు కోసం సాధారణ మానవుడి వలే అనేక కార్యాలు కూడా చేశాడు. అలా లోక కళ్యాణం కోసం శివుడు చేసిన పని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ప్రస్తుత కథనంలో ఆ ప్రాంతం, అక్కడ వెలసిన దేవాలయం ఆదిలాబాద్ జిల్లాలోని సిరిచెల్మ గ్రామంలో శివుడు లోకకళ్యాణం కోసం సాధారణ కార్మికుడి వలే మట్టి తట్టలను మోసాడు. పార్వతీ సమేతంగా ఇక్కడ స్వయంభువుగా వెలిసాడు. అంతటి ప్రాచుర్యం కలిగిన అతి పురాతన శివాలయంలో శుక్రవారం మండలంలోని దుబార్‌పేట్ గ్రామానికి చెందిన రేలా రేలా కళాకారుడు చాహకటి రవి పాడిన పాట వీడియోను చిత్రీకరించారు. స్థానికంగా ఉన్న మన సంస్కృతి సాంప్రదాయాలు మన దేవాలయాల విశిష్టత భాహ్య ప్రపంచానికి తెలియజేయాలని ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు రవి తెలిపారు. మహాశివరాత్రికి ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు రమేష్, సాయి, శంకర్, అజేయ్, సాయి, ఆశీష్, ఆలయ పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్కరికి ఆధార్ కార్డు ఉండాలి

**ప్రతీ ఒక్కరు ఆధార్ కార్డును కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రతీ ఒక్కరు ఆధార్ కార్డును కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ ప్రాంతీయ ఆధార్ కార్యాలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆధార్ కేంద్రాలలో సులువుగా ఆధార్ నమోదు, పేరు, చిరునామ తదితర వివరాలు మార్పులు, చేర్పులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురిలో గల ప్రధాన తపాలా కార్యాలయంలో పూర్తిస్థాయి ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని నూతన ఆధార్ కార్డు, ఆధార్‌లో మార్పు చేర్పులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాల యాలు, బ్యాంకులలో ఆధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో శిశువులు జన్మించిన వెంటనే వారి తల్లిదండ్రుల నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శిశువులకు తగు ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులకు సంబంధించి సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. త్వరలోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి, ఆధార్ కార్డులలో తప్పుగా ముద్రించబడిన వివరాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆధార్ కార్డు కోసం అవసరమైన అన్ని పత్రాలు, బయోమెట్రిక్ డేటాను సమర్పించిన తర్వాత, కార్డు మీ నివాస చిరునామాకు డెలివరీ కావడానికి సుమారు 90 రోజులు లేదా 3 నెలలు పట్టవచ్చు. ఇండియా పోస్ట్ ద్వారా ఈ కార్డును పంపిస్తారు. అయితే ఆధార్ కార్డు దరఖాస్తులు ఎక్కువగా ఉండటంతో కార్డుదారుడికి చేరడానికి 90 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఒక వ్యక్తికి అత్యవసరంగా వారి ఆధార్ కార్డు వివరాలు అవసరమైతే, వారు ఇ-ఆధార్ అని పిలువబడే డిజిటల్ కాపీని డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉంది. ఇ-ఆధార్ను ఆన్లైన్లో పొందడానికి, అధికారిక ఆధార్ కార్డు వెబ్సైట్ను సందర్శించాలి మరియు కార్డు యొక్క పిడిఎఫ్ వెర్షన్ను డౌన్లోడ్ చేయడానికి వారి నమోదు సంఖ్య, ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడి (విఐడి) ఉపయోగించాలి. వారి పేరులోని మొదటి నాలుగు క్యాపిటల్ అక్షరాలను వారి పుట్టిన సంవత్సరంతో కలిపి పాస్వర్డ్ ఉపయోగించి పిడిఎఫ్ తెరవవచ్చు. అన్ని పాఠశాలలను విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని సరి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డిఈఓ పి. రామారావు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, డిటిడివో అంబాజీ, సిడిపివో నాగలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ముక్రా(బి) గ్రామానికి చెందిన గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు గాను ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మారుతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభు స్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన



**సారంగాపూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వైకుంఠపూర్ గ్రామంలో గల పురాతన ప్రభు స్వామి శివాలయం పునర్నిర్మాణ మందిరంలో విగ్రహాలు మల్లికార్జున స్వామి,లక్ష్మీనరసింహ స్వామి,సంతాన లక్ష్మీదేవి, హనుమాన్ సహిత నవగ్రహాలు ధ్వజస్థంభం,శిఖర ప్రతిష్టాపన మహోత్సవం కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శుక్రవారం ఆలయ నిర్వాహకులు,గ్రామస్థులు ప్రధాన అర్చకులు ఆనంద్ తెలిపారు ఇట్టి కార్యక్రమం శని, ఆది,సోమవారాల్లో వేద పండితులు శ్రావణ్ కుమార్,రాజు,ప్రవీణ్ శర్మచే ప్రతిష్టాపన అనంతరం మహా అన్నదానం ఉంటుందన్నారు. ఈ మహోత్సహానికి మండల వాసులతో చుట్టుపక్కల గ్రామాల భక్త జననం అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి

**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలనలో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికిహాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజావాణిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజావాణిలో చేసిన దరఖాస్తులు గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి, విద్యుత్, రైతు రుణమాఫీ,అటవీ హక్కుల సమస్యలు, రేషన్ కార్డులు,మొదలగు వాటిపైన అర్జీదారులు చేసుకున్న ఫిర్యాదులను ఒక్కొక్కటిగా పరిష్కారం అయ్యే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో లక్ష్మణ్, తాసిల్దార్ సత్యనారాయణ, ఏవో కైలాస్ జాదవ్, ఎంపీఓ సత్యానంద్, ఏపీవో నరేందర్ గౌడ్, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శిలతో పాటు అధికారులు పాల్గొన్నారు.




# మార్చిలోపు పనులు పూర్తి చేయాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

మార్చిలోపు ప్రధానమంత్రి శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్ర వారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో పనులు సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. అదనపు గదులు, మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణం, భవన మరమ్మతులు, సైన్స్ ల్యాబ్, సీసీ కెమెరాల ఏర్పాటు తోపాటు ఇతర మౌలిక వసతులు చేపట్టి మార్చి నెల చివరి కన్నా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# పంట పొలాల్లో బాపు బర్త్ డే

- ముఖరా (కె) గ్రామంలో సంబురాలు
- ప్లకార్డులు, ఫ్లెక్సీల ప్రదర్శన
- కేసీఆర్ ఫొటోకు పుష్పాభిషేకం
- మళ్లీ ముఖ్యమంత్రి కావాలని నినాదాలు
- ముఖరా(కే) గ్రామస్తులు ముందస్తుగా ఆయన జన్మదిన వేడుకలు..




**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

రైతు బంధువు, మాజీ సీఎం కేసీఆర్‌కు పంట పొలాల్లో పుష్పాభిషేకం చేస్తూ ముఖరా(కె) గ్రామస్తులు శుక్రవారం ముందస్తు జన్మదిన వేడుకలను నిర్వహించారు. పల్లెల్లో సంక్షేమ పథకాలు అందాలంటే కేసీఆర్ సారే రావాలి, మళ్లీ కారే కావాలని పంట పొలాల్లో కేసీఆర్ ఫొటోకు పుష్పాభిషేకం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ముందస్తుగా జరుపుకున్నారు. రైతు రాజు కావాలంటే తెలంగాణకు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కేసీఆర్ 'పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి రంగంలో అభివృద్ధి జరిగిందని, కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాల ప్లకా ర్డులను ప్రదర్శిస్తూ బాజా భజంత్రీలు, డప్పులు వాయిస్తూ పంట పొలాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది తిరగకముందే కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యం చెందిందని, ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో విఫలం అయ్యారన్నారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడే సుభాష్, తిరుపతి, ప్రహ్లాద్, దత్త, శ్రీరామ్, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# మెరిట్ స్కాలర్షిప్‌కు అష్టా విద్యార్థులు

**ముథోల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్‌కు అష్ట ఉన్నత పాఠశాల నుండి గుమ్ముల గాయత్రి, చంసుర్ అర్చన,సిర్మల అభిలాష్, బ్యాగరి హర్షవర్ధన్, బొంత మనితేజ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజ్జూరు సాయి రెడ్డి తెలిపారు మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి ప్రోత్సాహంతో ఎంపికైనట్టు వెల్లడించారు. వారిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, గ్రామ యువకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ స్కాలర్షిప్ పొందిన ఐదుగురు విద్యార్థులకు 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరము పన్నెండు వేల నగదు స్కాలర్షిప్ రూపంలో అందుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రోత్సాకాన్ని విద్యార్థులు ప్రతి ఒక్కరు అర్హత పొందాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఇంద్రానగర్‌లో గల ప్రభుత్వ వెనకబడిన తరగతుల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్నిపూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఖచ్చితమైన సమయ పాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి డి.శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి కె. సత్యనారాయణ రెడ్డి, వసతిగృహ వార్డెన్ యోగేశ్వర్, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**బేల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐకెపీ ఏపీఎం సుజాత సూచించారు. బేల మండల కేంద్రంలోని పద్మావతి మండల సమైక్య సమావేశ మందిరంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏపీఎం సుజాత మాట్లాడుతూ సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక స్వాలంబనతో పాటు మహిళ సంఘాల సభ్యులకు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలు పెరిగే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపీ సీసీలు శరత్ రెడ్డి , ప్రమోద్, దేవానంద్, లక్ష్మి, మహిళ సమైక్య అధ్యక్షురాలు మంజూష, కార్యదర్శి భీం భాయి, వీఓఏలు పాల్గొన్నారు.



# సద్గురు పూలాజీ బాబా మార్గంలో నడవాలి



**వాంకిడి, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని మాలి సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ అధ్యక్షుడు సెండ్ వాసు అన్నారు. శుక్రవారం మండలంలోని బంబార గ్రామంలో పరమ హంస సద్గురు శ్రీ పూలాజీ బాబా గాన కేంద్ర 16వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వాసు మాట్లాడుతూ పూలాజీ బాబా చూపిన మార్గం లో ప్రతి ఒక్కరు నడవాలని, బాబా చూపిన ఆధ్యాత్మిక ధ్యాన మార్గాలతో ఎన్నో కుటుం బాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా వాసును సన్మానిం చారు. కమిటీ నిర్వాహకులు ఆనందరావు, రమేష్, కృష్ణాజీ, ప్రకాష్, బడిరాం, ధ్యాన మండల కేంద్ర శాఖ కమిటీ సభ్యులు బెండరి కృష్ణాజీ, జ్యోతిబా, పెట్ కార్ సతీష్, సండే రవి, సండే అన్నాజీ, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జొన్నల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో జొన్నల కేంద్రం సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు బజార్‌హత్నూర్ రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు శేఖర్ మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామపంచాయతీలలో రైతులు పండించిన జొన్నలు ఇచ్చోడ మార్కెట్‌కు వెళ్లి అమ్మాలంటే దూరం భారంగా మారిందన్నారు. బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుంది కోరారు. ఎమ్మెల్యే స్పందించి మార్కఫెడ్ డీఎంతో మాట్లాడుతానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువకులు తోకల లింగన్న, ముదుగుల సురేష్, కల్వ సుకుమార్, షఫీ, రైతులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్‌లో గుబ్బ గ్రామస్థుల చేరిక

**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గుబ్బ గ్రామస్తులు శుక్రవారం మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గ్రామస్థులకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్థులు మాట్లాడుతూ అభివృద్ధి చేసే సత్తా ఉన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చూసి పార్టీలోకి వచ్చామని తెలిపారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమాలే తెలంగాణకు శ్రీరామ రక్షగా భావించి పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయాలంటే కేసీఆర్‌కే సాధ్యమని అన్నారు. గిరిజన గ్రామాలను పంచాయతీ లుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని వివరిం చారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలని గ్రామానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, విజయ్ రెడ్డి, గణేష్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీపార్క్‌తో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటాం



మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఐటీ పార్కు కోసం భూములు తీసుకుంటున్న హాజీపూర్ మండలంలోని వేంపల్లి, ముల్కల్ల, పోచంపాడు గ్రామ దళిత రైతులకు అండగా నిలబడతామని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో భూ బాధితులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేంపల్లి గ్రామ శివారులో ఇండస్ట్రియల్ హబ్, ఐటీ పార్క్ ఏర్పాటు కోసం సేకరిస్తున్న 300 ఎకరాల భూమికి, ఎకరానికి రూ. 13 లక్షల పరిహారం ప్రకటించడం దారుణమని, ప్రస్తుతం అక్కడ పట్టా భూమికి 50 లక్షలు ఎకరానికి పలుకుతుందన్నారు. ఈ భూముల్లో ఎక్కువగా ఎస్సీలకు చెందిన వారికే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ భూములను ఉచితంగా పంపిణీ చేశామని గుర్తు చేశారు. 2013 యాక్ట్ ప్రకారం అనగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అసైన్డ్ ల్యాండ్స్‌కు సైతం పట్టా భూమితో సమానంగా పరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు నిచ్చిందని వెల్లడించారు. ఈ చట్టం ప్రకారం ఆ ప్రాంతంలో జరిగిన లావాదేవీలను పరిగణలోకి తీసుకొని ఆ రేటుకు మూడు రెట్లు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ విలువ ప్రకారం ఆ ప్రాంతంలో ఎకరానికి 6.50 లక్షలు ఉందని, మూడు రెట్లు కలిపి రూ.26 లక్షల చెల్లించవలసి ఉంటుందన్నారు.

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రోద్భలంతో..**

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రోద్భలంతో దళిత రైతులను బెదిరించి ఆర్డీవో, ఎమ్మార్వో సంతకాలు స్వీకరించి రూ.13 లక్షలకు ఖరారు చేయడం అక్రమమని ఆరోపించారు. ఇది కేవలం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లబ్ధి పొందడానికి మాత్రమే చేస్తున్న ప్రక్రియ అని విమర్శించారు. దళితుల నుంచి రూ. 13 లక్షలకు భూమిని కొనుగోలు చేసి అక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు అయ్యాక కోట్లలో అమ్మి డబ్బులు దండుకోవచ్చని కుట్ర అని మండిపడ్డారు. రైతులకు న్యాయం జరిగే వరకూ తాము రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్, మాజీ సర్పంచులు పోచయ్య, శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, వెంకటేష్, సత్యం, బాధితులు శేఖర్, సతీష్, మహిళా రైతులు పాల్గొన్నారు.

## కాసిపేటను వందశాతం
# అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దాలి

■ మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ■ జిల్లాలో వయోజనులను విద్యావంతులుగా మార్చడానికి కృషి చేయాలి

**కాసిపేట, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
సమాజంలో చదువు రాని వారి కోసం చదువుకున్న మనం బాధ్యత వహించి చదువు చెప్పాలని, కాసిపేటను 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లకు చదువు నేర్పించడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దురా ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత లతో కలిసి హాజం య్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వయోజన విద్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, మైనార్టీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, విద్యాశాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బంది సమన్వయంతో కాసిపేట మండలంలో 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, ఇందు కొరకు అన్ని శాఖలు సహాయ సహకరాలు అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కాసిపేట మండలంలోని 2వేల 5 మంది మహిళలు,





1 వేయి 447 మంది పురుష నిరక్షరాస్యులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అధికారులు, సిబ్బంది, అక్షర వాలంటీర్లు, చదువుకున్న వారు తమ వంతు బాధ్యత వహించి అక్షరాస్యులుగా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కె.చౌదరి, క్వాలిటీ ఎడ్యుకేషన్ సమన్వయకర్త సత్యనారాయణ మూర్తి, సమన్వయకర్తలు, రీసోర్స్ పర్సన్లు, అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా కుస్తీ పోటీలు



**ముథోల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ మల్లన్న జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది. ప్రతి ఏడాది పౌర్ణమి పురస్కరించుకొని ఆనవాయితీగా కొనసాగుతుంది. శుక్రవారం జాతర పురస్కరించుకొని వివిధ గ్రామాలతో పాటు తెలంగాణ మహారాష్ట్రకు చెందిన భక్తులు పాల్గొని జాతర తోపాటు కుస్తీలను వీక్షించారు. ఈ జాతరలో భాగంగా కుస్తీ పోటీలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హెూరాహెూరీగా సాగాయి. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మల్ల యోధులతో పాటు మహారాష్ట్రకు చెందిన మల్లా యోధులు పాల్గొన్నారు. మల్ల యోధులు చివరి వరకు నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడిన తీరు చూపరులను కనువిందు చేసింది. చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన విజేతకు పది వేల నగదును,వెండి కడియం రెండవ విజేతకు ఐదు వేల నగదును అందించారు. దాదాపు మల్ల యోధులకు లక్ష వరకు నగదు బహుమతులను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఎడ్బిడ్ కుస్తీ పోటీలు అంటే మల్లాయోధులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వీక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైతం కుస్తీ పోటీల సందర్భంగా గట్టి బందోబస్తు నిర్వహించారు. కుస్తీ పోటీలను చూడడానికి యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బిడిసి సభ్యులు, మాజీ సర్పంచ్ దత్తాత్రి, నిమ్మ పోతన్న, ముథోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 40 వసంతాలు పూర్తిచేసుకున్న కామర్స్ కళాశాల



ఆకట్టుకున్న నృత్యాలు.. రక్తదాన శిబిరం ఏర్పాటు
హాజరైన ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల 40 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం కళాశాలలో ఫార్మేషన్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభం కాగా అదనపు కలెక్టర్ శ్యామలదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమెకు యాజమాన్యం విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కళాశాల ఆవరణలో ఎన్సిసి ఎన్ఎస్ఎస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కళాశాల పూర్వ ప్రిన్సిపాళ్ళు నారాయణరావు, సంతోష్ కుమార్లకు శాలువతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థుల ఈలలు కేకలు వేస్తూ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ గురువుల విశిష్టతను, గురుశిష్యుల మధ్య సంబంధాన్ని తెలియజేశారు. గురువులను గౌరవించాలని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. 41 వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో కళాశాల సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జేసిని, ప్రిన్సిపాల్ ను కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఎన్సిసి కేర్ టేకర్ అధికారి చంద్రకాంత్ ఎన్సిసి ప్రోగ్రాం అధికారులు పృథ్వీరాజ్, యాకూబ్ అలీ, కోటయ్య, రేఖ, అనిత, స్వప్న, ముబారక్, గోపాల్, నరేష్, శ్రీనివాస్, బోధన బోధనేతర ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు ఉన్నారు.

# కేసీఆర్ బర్త్ డే.. ప్రతి కార్యకర్త మూడు మొక్కలు నాటాలి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
హరితహారం పేరుతో తెలంగాణను ఆకుపచ్చగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక కార్యక్రమంలో భాగంగా వృక్షార్చన పేరుతో ప్రతి కార్యకర్త మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి పార్టీ కార్యాలయంలో మూడు మొక్కలు నాటి వృక్షార్చన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ఈనెల 17న ఉందన్నారు. వేడుకలను ఆర్భాటంగా జరుపుకోకుండా పచ్చదానం పెంపొందించడంతో పాటు పర్యావరణంపై అవగాహన కల్పించేల ప్రతి ఒక



కార్యకర్త మూడు మొక్కలు నాటాలన్నారు. తన వంతుగా పార్టీ కార్యాలయంలో మూడు మొక్కలు నాటడం జరిగిందన్నారు. వృక్షాలతో మానవ మనుగడ ఉందని, వాటిని పెంచుకుంటూ పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజయ్, నారాయణ, సాజిదోద్దీన్, పండ్ల శ్రీను, మెట్టు ప్రహ్లాద్, నర్సింగ్, దాసరి రమేష్, ధమ్మపాల్, బుట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధికి సహకరించండి



**బజార్హత్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
రంజాన్ పండుగ వస్తున్న సందర్భంగా బజార్హత్నూర్ లో గల ఈద్గా అభివృద్ధికి సహకరించాలని మండల జామ మసీద్ కమిటీ సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ను కోరారు. శుక్రవారం నెరడిగొండ మండల కేంద్రం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రంజాన్కు ఈద్గాలో పనులు, సమస్యలను విన్నవించారు. కమిటీ సదర్ మజర్ కమిటీ సభ్యులు యూ సుఫ్, అహ్మద్, షాహిద్, సలీం, అజర్, నాహిద్, సల్మా న్, బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ ఉన్నారు.

## రెండు బైక్‌లు ఢీ : ఒకరికి గాయాలు

**ముథోల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. తరోడా వైపు నుంచి ఎడ్బిడ్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎడ్బిడ్ వైపు నుండి తరోడా వైపు వస్తున్న బైక్ శుక్రవారం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో లోకేశ్వరం మండలంలోని మోల గ్రామానికి చెందిన అజయ్కు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో బైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## మరి కొద్ది రోజుల్లో వివాహం
# ఇంతలోనే అఘాయిత్యం యువకుడి ఆత్మహత్య

**కుభీర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బెల్గాం నంబర్ 2 తండాకు యు వకుడు రోహిదాస్ (30) చెట్టుకు ఉరి వేసు కుని ఆత్మహత్య చేసు కున్నట్లు ఎస్ఐ పి.రవీందర్ తెలి పారు. రోహిదాస్ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. అతనికి పెళ్లి నిశ్చయమయ్యాయి. పెళ్లి ఇష్టం లేక పెండ్లి సమయం దగ్గర పడుతుండంతో భయంతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుభలేఖలు పంచడానికి వెళ్లిన తండ్రికి కుమారు ని మరణ వార్త తెలియాల్సి వచ్చింది. అండగా ఉంటాడ నుకున్న కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**ముథోల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని నేతాజీనగర్‌లో బంజారాల ఆరాధ్య సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బంజారాల కుల పెద్దలు అనిల్ రాథోడ్, నాను జాదవ్, మధుకర్, రామ్, విజయ్, సతీష్, కార్తీక్, సరస్వతి, రాజేశ్వరి, శాంతాబాయి, కాంతాబాయి, మేనక తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగ పరీక్షలు తనిఖీ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షలను శుక్రవారం డీఐఈవో కళ్యాణి తనిఖీ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రాక్టికల్స్ ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన పరీక్షకు జనరల్ విభాగంలో 570 మంది విద్యార్థులకు 543 మంది హాజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో 75 మందికి 71 మంది హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన పరీక్షకు జనరల్ విభాగంలో 364 మందికి 348 మంది, ఒకేషనల్ విభాగంలో 106 మందికి 103 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.

## పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ వాయిదా

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న చేపట్టాల్సిన అల్బెండజోల్ కార్యక్రమం వాయిదా పడింది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లల్లో నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఒకసారి, 17న మరోసారి పిల్లలకు మాత్రలు వేయాలని అధికారులు నిర్ణయించారు. ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బందికి శిక్షణ కల్పించారు. ఆ తర్వాత అనివార్య కారణాలతో కార్యక్రమాన్ని వాయిదా వేశారు.

## గిరిజన రైతుల ఆందోళన

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం తిర్యాణి మండలం మంగీ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రబండ గ్రామానికి చెందిన గిరిజన రైతులు ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ మాట్లాడుతూ గిరిజన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఎర్రబండ గ్రామానికి చెందిన రైతులు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు రెవెన్యూ అధికారులు గతంలో పట్టా మంజూరు చేశారని తెలిపారు. ప్రస్తుతం మండలానికి వచ్చిన తహసీల్దార్ వారి పట్టాలు రద్దు చేసినట్లు తెలపడంతో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఫిర్యాదు చేసిన సమయంలో 15రోజుల్లో విచారణ చేపట్టి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయినా రెవెన్యూ అధికారులు నోటీసులు పంపుతున్నారని తెలిపారు. గిరిజన రైతులకు న్యాయం చేయని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్లో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, టీకానంద్, కృష్ణమాచారి, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
### రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్రవారం రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగివుండాలను ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటననుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ




పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయపాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతోపాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను



అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికలమాష్టర్ శిక్షణా నిర్వాహకులు లక్ష్మణ్ వివరించారు. ఈ శిక్షణ లో ట్రైనీ కలెక్టర్ అభీగ్యాన్, జిల్లా పరిషత్ సీఈఓ జితేందర్, ఫణీంద్ర, మాష్టర్ ట్రైనర్లు శివ ప్రసాద్, రాజశంకర్, శ్రీహరి బాబురిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

పాఠశాలల అభివృద్ధి కొరకు పీఎంశ్రీ కింద మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకొని పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 24 పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని పాఠశాలల్లో తరగతి గదులు, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, తదితర పలురకాల పనులకు వినియోగించుకోవాలని సూచించారు. విద్యా శాఖ సెక్రటరి శుక్రవారం సమగ్ర శిక్ష, పీఎం ఫండ్స్‌పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకొని పీఎంశ్రీ పాఠశాలల్లో కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం తెలంగాణ బాలికల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాల ను సందర్శించి కిచెన్ షెడ్, డార్మెటరీ, , డైనింగ్ హాల్, తదితర వాటిని పరిశీలించి, పాఠశాల కు అవసరమైన మరమ్మత్తులు కొరకు అంచనాల నివేధిక సమర్పించాలని , ఇన్ కంప్లీట్ బిల్డింగ్ వివరాలను ప్రిన్సిపల్ లలితకుమారిని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రత్యేక తరగతులను, అభ్యాస దీపికలను వినియోగించుకొని, సబ్జెక్టుల వారీగా తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. బాగా చదువు కొని పదిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు.



## ఖాళీగా ఉన్న ఇంట్లో మంటలు



**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఉన్న ఓ పాడుబడిన ఇంట్లో శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఇట్టి పక్కనే ఆస్పతి ఉండటంతో స్తానికులు అగ్నిమాపకశాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలు అదుపు చేశారు. ఇంట్లో చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా పొగ కమ్ముకుంది. పైర్ సిబ్బంది మంటలు అదుపు చేయడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఘటనాస్థలాన్ని ఎస్పీ జానకీ షర్మిల పరిశీలించారు.

## ఆధ్యాత్మిక పఠనంలో రాణించిన విద్యార్థులకు సన్మానం

**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

అనుక్షణం ఆధ్యాత్మిక భావాలతో ముందుకెళ్లాలని ముఫ్తీ ఇలియాజ్ హామేద్ అహ్మద్ ఖాస్మీ సూచించారు. షబ్బేబరాత్ పవిత్ర జాగరణ రాత్రిని పురస్కరించుకొని మాట్లాడారు. షబ్బేబరాత్ మానవ జీవన వ్యవహారిక వార్షిక గణనను అంచనాలు వేసి తగిన గీత బోధలు చేసే మహెూన్నతమైన దినమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆధ్యాత్మిక విషయాల పఠనంలో రాణించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు.

# విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** రంగారెడ్డి ఎల్బీనగర్‌లో కోర్టులో న్యాయమూర్తిపై ట్రయల్ నిందితుడు దాడి చేయడం పోలీసుల వైఫల్యమే కారణమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎనాల నగేష్ అన్నారు. న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. నింది తుడిపై చర్యలు తీసుకోవడంతో పాటు భద్రత చర్యలు కట్టు దిట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎనాల నగేష్ మాట్లాడుతూ బహిరంగ కోర్టులో ట్రయల్ నిందితుడు రంగారెడ్డి ఎల్బీ నగర్ 9వ అదనపు జడ్జీపై చెప్పుతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో కూడా దాడులు జరిగిన సందర్భంగా న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలని పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకుండా పోతుందన్నారు. దాని కారణంగా దాడులు జరుగుతున్నాయన్నారు.

పోలీసుల భద్రత వైఫల్యం కారణంగానే కోర్టులో న్యాయమూర్తిపై దాడి జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో హైకోర్టు కూడా పోలీసులకు దిశ నిర్దేశం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చందు సింగ్, అబ్దుల్లా ఖాన్, డీఎస్పీ శర్మ, అమరేందర్ రెడ్డి, ప్రదీప్ సర్కార్, దిలీప్ దేశముక్, బోల్లరం సుదీర్, మహేందర్, కాప్రే రవీందర్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు సమయపాలన పాటించకుంటే చర్యలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** రిమ్స్ వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదంటూ పత్రికల్లో వచ్చిన వార్తలపై కలెక్టర్ రాజర్షిషా స్పందించారు. రిమ్స్ డైరెక్టర్‌ను వివరణ కోరారు. వైద్యులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు రిమ్స్ డైరెక్టర్ ఆస్పత్రిలోని ప్రొఫెసర్లు, ఆయా విభాగాల హెచ్ఓడీలు, అసోసియేషన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రిమ్స్‌కు వచ్చేది పేదలే అధికమని, జిల్లాలో ఎక్కువ శాతం మంది ఆదివాసీ, గిరిజనులు ఉన్నారని తెలిపారు. విధులు సక్రమంగా నిర్వహించాలని, సమయపాలన పాటించాలన్నారు. నిర్లక్ష్యం వహించే చర్యలు తప్పవన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**చెన్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధి కారులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలోగల బతుకమ్మ వాగు వద్ద గల సంపు, బట్టిగూడెం వాటర్ ట్యాంక్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిలో నిరంతరం శుద్ధజలాన్ని అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. ఎక్కడైనా పైపులైన్లకు లీకేజీలుంటే గుర్తించి వెంటనే మరమ్మతు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న ట్యాంక్ నిర్మాణ పనులు వేగవంతం చేసి వేసవిలో తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రాజకుమార్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** హాజీపూర్ శివారు జాతీయ రహదారిపై ఈనెల 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. హాజీపూర్కు చెందిన శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై మంచిర్యాల వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మతిస్థిమితంలేని గుర్తు తెలియని మహిళ (55)ను ఢీకొట్టాడు. మహిళకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. నాగరాజు ఫిర్యాదు మేరకు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి..

**సోన్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** ఈ నెల 12న మద్యం మత్తులో పురుగుల మందుతాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని లెఫ్ట్ పోచంపాడు గ్రామానికి చెందిన దండుగుల కార్తీక్ (30)కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. బుధవారం రాత్రి మద్యం మత్తులో గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు నిజామాబాద్లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతుని సోదరుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కే.గోపీ తెలిపారు.

## విద్యుత్ మోటార్ల వైర్లు చోరీ

**ఖానాపూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** మండలంలోని బాదనకుర్తి, మస్కాపూర్ గ్రామాల్లోని పుట్టిరేవు ప్రాంతంలో గోదావరి తీరం వెంబడి మెట్పల్లి- ఖానాపూర్ ప్రధాన రహదారి సమీపంలోని పంటపొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ల వైర్లు గురువారం రాత్రి చోరీకి గురయ్యాయి. 10 మందికి సంబంధించిన విలువైన కాపర్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని శుక్రవారం రైతులు మాసుల లక్ష్మీరాజం, పార్శపు నర్సయ్య, కుమ్మరి శ్రీను, లింగాల శ్రీను, చిలుకూరి వెంకట్రాములు, శనిగారపు శంకర్, మొగిలి భీమేశ్, రొడ్డ వెంకట్రాజం, గంగారెడ్డి, తుప్ప రాజేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైర్ల విలువ సుమారు రూ.70వేల వరకు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాహుల్ తెలిపారు.

## ఆత్మహత్యకు యత్నించిన ఒకరు..

**గుడిహత్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** 12న పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన మండలంలోని గర్కంపేటకు చెందిన ఉయిక మాధవ్ (52) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మాధవ్ తనకున్న ఎకరం భూమిలో ఈ ఏడాది పత్తి పంట సాగు చేశాడు. ఆశించిన దిగుబడి రాకపోవడంతో దిగాలు చెందాడు. బుధవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి భార్య భూంబాయికి చెప్పగా రిమ్స్‌కు తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందాడు.



## కుంభమేళాకు వెళ్లొస్తూ ఒకరు మృతి

**నేరడిగొండ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** కుంభమేళాకు వెళ్లివస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రంలోని కన్యకుమారి జిల్లా లక్ష్మీపురం నార్త్ సిటీకి చెందిన రాజేశ్, ముర్గన్ ఇద్దరూ కలిసి స్పోర్ట్స్ బైక్‌పై కుంభమేళాకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మండలంలోని లింగట్ల బస్టాప్ వద్ద బైక్ వెనుక టైర్ పగిలిపోవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఘటనలో తీవ్రగాయాలపాలైన రాజేశ్ (42) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా అనంతరం మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించారు. మృతుడు ఆటో మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది.

## డిప్యూటీ సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే

**భైంసా, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ముథోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నారాయణ్ రావు పటేల్ శుక్రవారం కలిశారు. కుల గణన, వర్గీకరణపై గాంధీభవన్లోని ప్రకాశం హాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం ఉండగా, ముథోల్ నుంచి హాజరయ్యారు. కార్యక్రమ అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి ముథోల్ నియోజకవర్గం సమస్యలు వివరించినట్లు పేర్కొన్నారు. పీసీసీఅధ్యక్షుడు,మంత్రులను కలిసినట్లు వెల్లడించారు.

## ఏజెన్సీలో బెల్ట్ మాఫియాపై పోలీసుల కొరడా

**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ఏజెన్సీ మండల కేంద్రంలో పెసా యాక్ట్ నిబంధనలకు (1/70)కి విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు కొరడా ఝులిపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ కొనసాగుతున్నందున స్థానిక ఎస్సై తిరుపతి ఎట్టకేలకు బెల్ట్ షాపుల పై నిషేధం విధించారు. దీంతో బెల్ట్ షాప్‌లో ఎంఆర్పి కంటే అదనంగా ఒక్కో క్వాటర్‌పై రూపాయలు 10 నుంచి 30 వరకు నిరుపేద, మధ్యతరగతి మద్యం తాగే వారు కూలినాలి చేసుకునే కుటుంబలకు కొంత వరకు లాభం చేకూరినట్లు అయిందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కిరాణా కొట్టు నుంచి పాన్ షాప్ నడిపే వారు కూడా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ అడ్డగోలుగా మద్యం రేట్లు పెంచి మరి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

## గ్యారంటీల అమలులో విఫలం

**భైంసా, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆరోపించారు. భైంసా పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో ఆయన పట్టణ, మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జీలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ స్థానాల పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రజలు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఢిల్లీ ఎన్నికల విజయోత్సాహంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి (పట్టభద్రులు), మల్కా కొమురయ్య (టీచర్స్) విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం?

**లక్ష్మణచాంద, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** పోలీస్ స్టేషన్లో ఒకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి చెందిన కుటుంబ సభ్యుల తగాదా కాస్త పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. అక్కడ మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి గుర్తు తెలియని పురుగుల మందుతాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా గమనించిన పోలీసులు వెంటనే అతని వద్ద. 3 నుంచి పురుగుల మందు లాక్కున్నారు. వెంటనే నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిసింది.

## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నియమించిన ఆర్వోలు, సహాయ ఆర్వోలకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణతో కలిసి హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సంబంధిత అధికారులు ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ, అభ్యర్థుల తుది జాబితా, గుర్తుల కేటాయింపు, పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పారితోషికం చెల్లించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)** ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పారితోషకం చెల్లించాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం అందించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆడె ప్రకాశ్ మాట్లాడుతూ గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేను ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమర్థవంతంగా పూర్తి చేశారని తెలిపారు. సర్వేలో పాల్గొన్న వారికి అందాల్సిన పారితోషకం నేటికీ అందలేదని, ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మధుకర్, రాజేశ్వర్, తిరుపతి, శ్యాంసుందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా బాసర కేంద్రంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొద్దంతా పని చేసి అలసిన కష్టజీవులు తమ అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అదనుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారులు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లుకు యువకులు, కూలీలుబానిసలవుతున్నారు. తెలిసీ తెలియని వయసులో కల్లు తాగడం అలవాటుకు చేసుకొని మత్తుకు బానిసలవుతున్నారు. గతంలో గ్రామాల్లో స్వచ్ఛమైన కల్లు లభించేది. ఇప్పుడు అంతటా కల్తీ కల్లే రాజ్యమేలుతోంది. దీనికి అలవాటు పడిన వారు మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారు. చిన్న వయసులోనే మోకాళ్లు, కీళ్ల నొప్పులు, బుద్ధి మందగించడం, బీపీ, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఈ కల్తీ కల్లు దొరకని సమయంలో మానసికంగా కుంగిపోతూ ఎందరో ఆసుపత్రుల పాలైన ఘటనలూ అనేకం ఉన్నాయి. కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ శాఖ 'మాములు'గానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి కల్తీ కల్లు దుకాణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




■ పేద కుటుంబాల్లో కల్లోలం ■ కోరలు చాస్తున్న కల్తీ కల్లు ■ బాసర కేంద్రంగా జోరుగా దందా
■ గ్రామాల్లో ఏరులై పారుతున్న కల్తీ కల్లు ■ రసాయన పౌడర్‌తో నీటిలో కలిపి వందల లీటర్ల కల్తీకల్లు తయారు
■ గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు ■ మామూళ్ల మత్తులో అధికారులు ■ రోగాల బారిన కల్లు ప్రియులు
■ కోట్లకు పడగలెత్తిన విక్రయదారులు ■ కల్తీ కల్లుకు చిత్తవుతున్న యువకులు, గ్రామీణ ప్రజలు
■ దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు

(ప్రభాత సమాచారం, నిఘా విభాగం)

నిర్మల్ జిల్లాలోని బాసర మండలంతో పాటు పరిసర గ్రామాల్లో ఈత, తాటి చెట్లు పెద్ద మొత్తంలో లేవు. ఉన్న వాటి నుంచే కల్లును తీసి గీత కార్మికులు కల్లులో నీళ్ల కలుపుతూ విక్రయిస్తున్నారు. కానీ కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా చెట్ల నుంచి తీసిన కొద్దిపాటి కల్లును మత్తు పదార్థాలతో కల్తీ చేస్తూ విక్రయిస్తున్నారు. బాసర కేంద్రంగా పెద్ద మొత్తంలో తయారు చేసి పరిసర గ్రామాలైన బిద్రెల్లి, టాక్లి, కిరుగుల్(బి) తదితర గ్రామాల్లో కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు వ్యాపారం కొంతకాలం పాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ జోరుగానే సాగుతోంది. గతంలో కల్తీ కల్లులో ప్రధానంగా వాడే మత్తు పదార్థాల సరఫరాపై నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. అప్పట్లో కల్తీ కల్లులో కలిపే మత్తు మందులను సరఫరా చేసే వారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని పెద్దమొత్తంలోనే ముడి సరుకులను స్వాధీనం చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో కొద్దిరోజుల పాటు కల్తీ కల్లు వ్యాపారం తగ్గింది. ఇటీవల ఈ వ్యాపారం మరింత పెరిగింది. కల్లుతాగే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేదు. తక్కువ ఉత్పత్తి.. ఎక్కువ డిమాండ్ ఉండటంతో నిషేధిత కల్తీ కల్లుకు తయారీకి మొగ్గు చూపుతున్నారు.

## గ్రామాల్లో విచ్చలవిడిగా...





గ్రామాల్లో కల్తీ కల్లు ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని బిద్రెల్లి, టాక్లి, కిరుగుల్ (బి) తదితర గ్రామాల్లో కల్తీ కల్లు విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి.. ఈ గ్రామాలకు కల్లు బాసర నుంచి సరఫరా అవుతోంది. అంతా తెలిసినా సంబంధిత అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేసి కల్లు రాయుళ్లను అరికడ్డంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు విపిస్తున్నాయి. బాసర మండలంలోని కల్లు దుకాణదారులతో సంబంధిత అధికారులకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.. వీరి అండదండలతో రోజురోజుకు కల్లు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. కల్తీ కల్లు తయారీ కేంద్రాలను గుర్తించడంలో.. దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## మత్తు పదార్థాల వినియోగం..

జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లులో అల్ప్రాజోలం, డైజోఫామ్, క్లోరో హైడ్రేడ్ లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ వ్యాపారులు కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. గతంలో కల్తీ కల్లు తయారీలో వ్యాపారులు డైజోఫామ్ క్లోరోహైడ్రేడ్ లాంటి మత్తు పదార్థాలను ఉపయోగించేవారు. వీటి లభ్యత తగ్గడం.. ధర ఎక్కువగా ఉండడంతో ఇటీవలి కాలంలో అల్ప్రాజోలం అనే మత్తు మందును ఎక్కువగా ఉపయోగించి కల్లును తయారు చేస్తున్నారు. ఈత చెట్ల నుంచి తీసిన కొద్దిపాటి కల్లులో నీల్లు పోసి మత్తుమందు కలిపిన అనంతరం తియ్యగా ఉండేందుకు చెక్రీన్ పౌడర్, పులుపు కోసం ఈస్ట్ పౌడర్, నురుగు కోసం కొంత కెమికల్ రసం పోస్తున్నారు. మరిన్ని హానికరమైన పదార్థాలను కూడా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. బాసర మండలంలోని చాలా గ్రామాల్లో కల్తీ కల్లే విక్రయిస్తున్నారు. గతంలో దాడుల్లో కల్తీ కల్లు ఆనవాళ్లు గుర్తించిన ఎక్సైజ్ అధికారులు.. ఇప్పుడు తనిఖీలకు మంగళంపలికారు. నిబంధనల ప్రకారం చెట్లు ఉన్నచోటనే కల్లు విక్రయాలు జరపాలని ఆదేశాలున్నప్పటికీ వీటి పట్టించుకోవడం లేదు. దీంతో కల్తీ కల్లు వ్యాపారం 'మూడుపువ్వులు.. ఆరుకా యలు' అన్న చందంగా యథేచ్ఛగా కొనసాగుతోంది.



## కల్లు కల్లు దుకాణాలపై నిఘా కరువు..



బాసర మండల కేంద్రంగా కల్తీ కల్లు తయారు చేసి సమీప గ్రామాలకు సరఫరా చేసే దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ నిఘా కరువవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల అధికారులు కల్లు దుకాణాలలో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా 'మాములు' గానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిసున్నాయి.. కల్తీ కల్లుకు అలవాటు పడినవారు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నా యి. అడపాదడపా దాడులు చేసే కంటే పెద్దఎత్తున కల్తీ కల్లు తయారు చేసే కేంద్రాలపై దాడులు చేస్తూ.. నిత్యం నిఘా పెడితే కల్తీ కల్లును అరికట్టవచ్చు. జిల్లా యంత్రాంగం రంగంలోకిదిగి బాసర మండలంతో పాటు సమీప గ్రామాల్లో దాడులు చేస్తే అనధికారికంగా నడుపుతున్న వాటిపై ఉక్కుపాదం మోపేందుకు ఆస్కారం ఉంటుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు జిల్లా అధికారులను, సిబ్బందిని అలర్ట్ చేసి కల్లు దుకాణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కల్తీ చేస్తున్నారిలా...!

బాసర మండలం కేంద్రంగా కల్తీ కల్లు తయారీకి కొందరు ఉదయం లేవగానే వ్యాపారానికి తెర లేపుతున్నారు. ప్రతీ రోజు ఓ వాటర్ ప్లాంటికి మూడు వేల లీటర్ల క్యానతో టాటా ఏసీ వాహనం వస్తుంది.. క్యాన్‌లో రెండు వేల లీటర్ల నీళ్లు నింపి.. నిర్మానుష్య ప్రదేశానికి వాహనాన్ని తీసుకెళ్తారు. తదుపరి ఒక తెల్ల స్కూటీ పైన కల్తీ వ్యాపారస్తులు అక్కడికి చేరుకుంటారు.. బ్యాగులు తీసుకొచ్చి షుగర్ (తెల్ల చక్కెర) రసాయనాలను నీటి క్యాన్‌లో పోసి ఒక పెద్దపెద్ద కర్రతో కలిపి దాన్ని మిక్స్ చేసి తెల్లగా మారగానే.. రసాయనాలతో తయారైన కల్తీ కల్లును గ్రామాల్లోకి తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.



## ప్రజలు మళ్లీ కేసీఆరే సీఎం కావాలి

మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)

రాష్ట్ర ప్రజలంతా మళ్లీ కేసీఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని ఐసీడీఎస్ మాజీ రీజినల్ ఆర్గనైజర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అత్తి సరోజ పేర్కొన్నారు. ఈ నెల 17న కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని జన్మభూమినగర్‌లోగల వినాయక ఆలయం సమీపంలో మహిళలతో కలిసి మొక్కలు నాటారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు.



## ప్రతీ పోలీస్ స్టేషన్‌లో వారియర్స్ అందుబాటులో ఉంటారు

మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)

రోజు రోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సాధించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం అయిన మాట్లాడుతూ బాధితులకు సత్వరంగా న్యాయం చేకూర్చేందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని తెలిపారు. అవగాహన ఉన్నవారిని వారియర్స్‌గా ఎంపిక చేశామన్నారు.

# టైగర్‌జోన్‌లో ఆంక్షలు సడలించాలని వినతి

**జన్నారం, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
టైగర్‌జోన్‌లో ఆంక్షలు ఎత్తివేయాలని మండల కేంద్రానికి చెందిన పలువురు అధికారుల ముందు నిరసన తెలిపారు. అనంతరం ఎపీపీటీ శాంతారాం, డీఎతో శివ్ ఆశీష్ సింగ్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని కన్వెన్షన్ హాల్లో ఎన్జీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. టైగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్ హాజరయ్యారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు అక్కడికి వెళ్లి అధికారులు బయటకు రావాలని నినాదాలు చేశారు. సమావేశం నుంచి వారు బయటకు రాగానే రాత్రి వేళల్లో



స్థానికులకు అనుమతి ఇస్తున్నట్లు చెబు తున్నా చెకో పోస్టుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాత్రి వెళ్లనీయడం లేదని తెలి పారు. ఈక్రమంలో కొంత గలాటా జరిగింది. ఎస్సై రాజవర్ధన్ జోక్యం చేసుకుని అందరినీ సముదాయించారు. అనంతరం సమస్యను లిఖితపూర్వకంగా ఇస్తే ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఢిల్లీలోని అధికారులు ఆదేశాలివ్వాలని, వినతిపత్రం ఇస్తే వారికి పంపిస్తామని పేర్కొన్నారు. దీంతో ఎఫ్‌పీటీ, డీఎఫ్వోలకు స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, మోహన్ రెడ్డి, రియాజొద్దీన్, నందునాయక్, సతీశ్, ఎన్ఎస్ఎరీఐ నాయకులు సోహెల్, గణేశ్, వెంకటరాజం, బాబా, ఇక్రం, సతీశ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## పంటచేనులో కొండచిలువ

**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
పంటచేనులో భారీ కొండచిలువ చిక్కిన సంఘటన శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రం సమీపంలో చోటు చేసుకుంది. స్థానిక వెంకటాపూర్ నుంచి అక్కాపూర్ వెళ్లే దారిలో ఉన్న తన పొలంలో గురువారం రాత్రి బోరు ఆన్ చేసేందుకు రైతు సిద్దుల సురేష్ వెళ్లగా భారీ కొండచిలువ కనిపించింది. భయాందోళనకు గురైన సదరు రైతు జిల్లా కేంద్రంలోని శాంతినగర్లో నివాసముండే స్నేక్ క్యాచర్ గిరిగంటి వినీలు సమాచారం అందించగా అతను వచ్చి చాకచక్యంగా కొండచిలువను పట్టుకున్నాడు. మేకపిల్లను మింగిన కొండచిలువ భుక్తాయాసంతో కదలలేని స్థితిలో ఉండిపోయింది. స్నేక్ క్యాచర్ వినీల్ సమీప అటవీ ప్రాంతంలో విడిచి పెట్టడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## బైక్ చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్

**ముథోల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని పలు కాలనీల్లో బైక్ చోరీలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సీఐ గోపీనాథ్ తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మేకలవార్ సాయినాథ్ అతని స్నేహితులైన అనిల్, సురేష్తో కలిసి గత నెలలో పట్టణంలోని పంజేషా మసీద్ సమీపంలోని ఓ ఇంటిముందు, పక్కనే ఉన్న మరో గల్లీలో బైక్లు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు సీఐ తెలిపారు. శుక్రవారం నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సై శ్రీనివాస్, క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీసీ ప్రమోద్‌ను ఎస్పీ అభినందించారు.

## ఆర్టీసీ బస్సులో మహిళ బ్యాగ్ చోరీ

**ఇచ్చోడ, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివాసముంటున్న కేంద్రే కేరబాయి బ్యాగ్ శుక్రవారం ఆర్టీసీ బస్సులో చోరీకి గురైంది. బాధిత మహిళ శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్‌లో ఉన్న బంధువుల ఇంటికి ఆర్టీసీ బస్సులో బయలుదేరింది. ఆదిలాబాద్ బస్సు దిగుతున్న క్రమంలో బ్యాగ్ కనిపించకుండా పోయింది. బ్యాగులో రూ.50 వేల నగదు ఉన్న ట్లు పేర్కొంది. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పైలట్ ప్రజావాణి ఫిర్యాదుల బహిరంగ విచారణకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంప్రసాద్, తహసీల్దార్ ప్రవీణ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విధుల్లోకి తీసుకోవాలని వినతి...

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఐదుగురు సీఆర్టీలను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆడే ప్రకాశ్ శుక్రవారం ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలను తొలగించడంతో కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. దీనిపై పునరాలోచించాలని కోరారు.

# గాంధారి మైసమ్మ జాతర షురూ



**చెన్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని బొక్కలగుట్టలో శుక్రవారం గాంధారీ మైసమ్మ జాతర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగనున్న జాతరలో భాగంగా మొదటిరోజు ఆదివాసీ నాయకులు దేవతా మూర్తులకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. సదర్ భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం తప్పెటగూళ్ళ ఆటలు, పిల్లనగ్రోవి వాయిద్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య దేవతా మూర్తులతో ఊరేగింపుగా బొక్కలగుట్ట, గాంధారి వనం, గద్దె రాగిడి, ఏసీసీ మీదుగా మంచిర్యాల గోదావరినదికి తరలివెళ్లారు. సంప్రదాయబద్ధంగా నైవేద్యం సమర్పించి దేవతామూర్తులను శుద్ధిచేసిన అనంతరం ఆలయానికి చేరుకున్నారు.

### జాతర ఘనంగా నిర్వహించాలి..

అధికారులంతా సమన్వయంతో పనిచేసి మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. ఆలయం వద్ద మొక్కులు చెల్లించిన అనంతరం జాతర జరిగే ఖిల్లా ప్రాంతాన్ని సందర్శించారు. జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. ఖిలాపైన కాలభైరవుడి విగ్రహాన్ని దర్శించుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో భాగంగా రెండోరోజు శనివారం ఉదయం ఆదివాసీ నాయకోడు గ్రామ దేవత పోచమ్మ తల్లికి పూజలు నిర్వహించి భీమన్న దేవునికి పట్నాలు వేస్తారు. సాయంత్రం గోదావరి జలాలతో దేవతామూర్తులకు మరోసారి అభిషేకాలు చేసి జాతర జరిగే ఖిల్లా దిగువ ప్రాంతానికి తీసుకెళ్తారు. రాత్రి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తప్పెటగూళ్ళ, లక్ష్మీదేవర కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మైసమ్మ తల్లికి పెద్దపూజ నిర్వహిస్తారు. కార్యక్రమంలో మందమర్రి తహసీల్దార్ సతీశ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, ఆయా శాఖల అధికారులు, ఆదివాసీ నాయకోడ్ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పడిన భారీ వృక్షం

### అర్ధరాత్రి వాహనాల రాకపోకలకు అంతరాయం



**బోథ్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద గురు వారం అర్ధరాత్రి భారీ వృక్షం ఒక్కసారిగా నేలపై పడడంతో వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిన సంఘట మండలంలో చోటుచేసుకుంది. సమాచారం పోలీసులకు తెలియడంతో సంఘటన స్థలా నికి చేరుకున్న పోలీసులు నేలకొరిగిన వృక్షాన్ని జేసీబీ సహా యంతో తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూశారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు స్పందించడంతో వాహనదారులు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం కేటాయించాలి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని రెండోవార్డు ఇందిరమ్మ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం కేటాయించాలని బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో హరికృష్ణకు బస్తీవాసులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో ఇందిరమ్మ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం కేటాయించగా, కొందరు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. బస్తీ ప్రజల ఆందోళనతో ఆ స్థలం లో అక్రమ నిర్మాణాన్ని తహసీల్దార్ కూల్చివేశారని గుర్తుచేశారు. ఆ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేసి, పకా భవనం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు జూపాక భాగ్యలక్ష్మి, మద్దుల జమున, కృష్ణపల్లి కళావతి, ఎండీ అజీమా బేగం, ఆరెల్లి మల్లయ్య, రంగం మహేశ్, సంబోధి సురేశ్ పాల్గొన్నారు.



## మూడు రోజుల మస్టర్లు ఇవ్వాలి



**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ మంచిర్యాల డిపోలో విధులు నిర్వహిస్తున్న తమకు యథావిధిగా మూడురోజుల మస్టర్లు కొనసాగించాలని టీమ్ ్ర డ్రైవర్లు: కోరారు. శుక్రవారం డీఎం జనార్దన్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. మంచిర్యాలకు చెందిన చెన్నూర్, బెల్లంపల్లి, దేవాపూర్ నుంచి హైదరాబాద్‌కు నడిచే ఆర్టీసీ బస్సులపై పనిచేసే టిమ్ డ్రైవర్లకు మూడురోజుల మస్టర్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్యూటీలను రెండు రోజుల మస్టర్ చేయటానికి యత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని నైట్ సర్వీస్ హైదరాబాద్ డ్యూటీలు రెండు రోజులు చేయటంతో చాలమంది డ్రైవర్లకు నిద్ర సరిపోక అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని గుర్తుచేశారు. డ్రైవర్ల బాధను అర్థం చేసుకుని నైట్ సర్వీస్ డ్యూటీలను మూడురోజులు ఇస్తూ నడిపించాలని కోరారు. టిమ్ డ్రైవర్లు సుదర్శన్, వెంకటేశ్, శ్రీనివాస్, ఎస్ఎస్ రెడ్డి, ఎస్ఆర్ రెడ్డి, రఫీయొద్దీన్, రవీందర్, ఎంబీరెడ్డి పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబవుతున్న వేలాల శ్రీమల్లన్నస్వామి

**జైపూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**
వేలాలలో ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడురోజులపాటు నిర్వహించనున్న శ్రీ మల్లన్నస్వామి జాతరకు అధి కారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, స్థానిక ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బందితో కలిసి గోదావరి తీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి తగిన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, తొలిరోజు గుట్టపై జరిగే జాతర సందర్భంగా భక్తులకు దివ్యదర్శనాలు, గుట్ట కింద ఆలయం వద్ద భక్తుల దర్శనాలు, దుకాణా సముదాయం ఏర్పాటు పనులను పరిశీలించారు. మహా రాష్ట్ర నుంచి కూడా వేలాదిగా భక్తులు వచ్చే అవకాశముండగా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్కింగ్‌కు వేలాల శివారులో రోడ్డుకు ఇరువైపులా చదును చేసినట్లు తెలిపారు.



# బ్యాగ్రౌండ్ లేకున్నా..

## తనదైన శైలిలో సినిమాలు...

సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోలో తన తండ్రితో కలిసి ఉన్న చిన్నారి ఎవరో తెలుసా.. ? తెలుగు సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన డేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. తర్వాత 2006లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. అయితే ఈ రెండు సినిమాలు అంజలికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తమిళంలో సూపర్ హిట్ అయిన షాపింగ్ మాల్ సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ చిత్రాన్ని తెలుగులో డబ్ చేయగా.. అదే స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ మురుగదాస్ తెరకెక్కించిన జర్నీ సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ రెండు సినిమాలు అంజలి కెరీర్ మలుపు తిప్పాయి. 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో కనిపించింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించిన అంజలి.. ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీలో కీలకపాత్ర పోషించింది. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా సటించిన సంగతి తెలిసిందే.





## బామ్మ పాత్రలో నటించడానికి నేను రెడీ

బ్యూటీ నేషనల్ క్రష్ రష్మిక ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడిపేస్తుంది. ఇటీవల పుష్ప-2తో భారీ హిట్ కొట్టిన ఈ అమ్మడు జోరు మరింత పెంచింది. ప్రస్తుతం ఛావా చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీతో తన ప్రతిభ కనబర్చి.. నెటిజన్ల మనసులో చెరగని ముద్ర వేసుకుంది. నేడు థియేటర్లలోకి వచ్చిన ఛావా చిత్రంలో విక్కీ కౌశల్, రష్మిక మందన్న ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ క్రమంలో రష్మిక మందన్న ఓ ఇంటర్వ్యూకు హాజరై పలు ఇంట్రెస్టింగ్ ముచ్చట్లు పంచుకుంది. "నేను ఏ విషయాన్ని కూడా సీరియస్ గా తీసుకోనని రష్మిక వెల్లడించింది. అలా ఆలోచిస్తూ పోతే ప్రతి చిన్న విషయం కూడా కష్టంగానే అనిపిస్తుందని తెలిపింది. కాగా నిజాయితీగా నా పని నేను చేసుకుంటూ పోతానని పేర్కొంది. అలాగే ఎవరైనా మూవీ కోసం నన్ను అప్రోచ్ అయినప్పుడు.. నేను ముందుగా స్టోరీకే ప్రిఫరెన్స్ ఇస్తానని చెప్పింది. స్టోరీ నచ్చినట్లైతే.. ఆ మూవీలో నలుగురి పిల్లలకు తల్లి మాత్రమే కాదు.. బామ్మ రూల్‌లో నటించడానికి కూడా సిద్ధమని.. వెనకాడనంటూ నేషనల్ క్రష్ చెప్పుకొచ్చింది. అలాగే నేను నటిస్తోన్న మూవీల సక్సెస్ వెనక ఎలాంటి ప్రణాళికలు లేవని.. విజయం అనేది మన చేతిలో ఉండదని పేర్కొంది. ఏదో శక్తి నన్ను నడిపిస్తుందని.. అదృష్టవశాత్తూ సినిమాలు ప్రేక్షకులకు నచ్చుతున్నాయని వెల్లడించింది. జనాలు కూడా నా సినిమాలు ఆదరిస్తున్నందుకు.. నా మీద చూపిస్తోన్న అభిమానానికి చాలా హ్యాపీగా ఉందని వివరించింది. అలాగే ఛావా చిత్రంలో నాకు అవకాశం వచ్చినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపింది. అంతేకాదు చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. ఇందులో యేసుబాయి పాత్రలో నటించానని.. ఇలాంటి రూల్‌లో నటించే చాన్స్ వచ్చినందుకు గర్వంగా ఉందని.. ఎప్పుడు ఈ పాత్రలో నటిస్తానని అనుకోలేదని రష్మిక మందన్న పేర్కొంది. నాకు తెలిసి ప్రతి ఒక హీరో ఇలాంటి స్టోరీలో భాగం కావాలని అనుకుంటారని చెప్పింది. మనం సాధారణంగా ఛత్రపతి శివాజీ గురించి తమ కుమారుడు శంభాజీ గురించి పుస్తకాల్లో చదివినప్పుడు అంతగా డెప్త్‌గా ఊహించుకోలేమని.. కానీ తమ జీవితాల్ని స్క్రీన్ పై వీక్షించినప్పుడు నిజంగా కళ్లకు కట్టినట్లే అనిపిస్తాయని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నేషనల్ క్రష్ రష్మిక మందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇకపోతే ఈ బ్యూటీ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం నేషనల్ క్రష్ ది గర్ల్ ఫ్రెండ్, సల్మాన్ ఖాన్-మురుగదాస్ కలయికలో వస్తోన్న సికిందర్ మూవీలో, కుబేర వంటి సినిమాలతో ఈ బ్యూటీ ఫుల్ బిజీగా ఉంది.

## ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధిఅగర్వాల్

నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే పరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. 'హరిహర వీరమల్లు' లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం'' అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా'' అని అన్నారు.

## నాకు దైవంతో సమానం



మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్‌హౌస్ లాంటివారని అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది. ''చిరంజీవిగారి సేవా కార్యక్రమాల గురించి ఎంతో విన్నాను. 'వాల్తేరు వీరయ్య' సాంగ్ షూటింగ్‌లో నేను ఆయన్ను ఎంతో గమనించాను. ఆపద అన్నవారికి నేను చూస్తుండగానే ఎంతో సాయం అందించారు. ఆ సాయం నా వరకూ కూడా వచ్చింది.'

## ప్రభాస్‌తో కలిసి చేయడం ఆనందంగా ఉంది



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఆయన నటిస్తున్న 544వ చిత్రమిది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందంతోపాటు అనుపమ్‌ఖేర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ''ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్ కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్ జయహో'' అని ట్వీట్ చేశారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ''మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. 'సీతారామం' తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు'' అని దర్శకుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వీ నటిస్తున్నారు.



## అతడు నన్ను ఎంతో వేధించాడు ..



దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిరదని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత





## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సామాజిక బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలో 10వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా రహదారి డివైడర్స్ మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మెరుగైన పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పట్టణాన్ని స్వచ్ఛ నిర్మల్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డీఈఓ పి. రామారావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు పాల్గొన్నారు.

# సొసైటీ పాలకవర్గాల గడువు పెంపు

## మరో ఆరు నెలలు అవకాశం - ఉత్తర్వులు అందజేసిన తుమ్మల నాగేశ్వర రావు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) పాలకవర్గాల గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల 14తో పాలకవర్గాల గడువు ముగిసింది. దీంతో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీల మాదిరిగానే సొసైటీల్లోనూ ప్రత్యేకాధికారుల పాలనను అమలు చేస్తారనే చర్చ సాగింది. అయితే తమ పదవీకాలం పొడిగించాలంటూ రాష్ట్రంలోని డీసీసీబీ చైర్మన్లు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి విన్నవించారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గాల పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు డీసీసీబీ చైర్మన్లకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఉత్తర్వులు అందజేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌లతో పాటు 77 సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు మరో ఆరు నెలల పాటు ఆయా పదవుల్లో కొనసాగనున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 615 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**చెన్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ జిల్లాల నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టుకున్నారు. రెండు లారీలు, టాటాఏస్ లోని 615 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి, కరీంనగర్, గోదావరిఖని పట్టణాల నుంచి చెన్నూర్ మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఉదయం స్టేట్ ఎన్ఫోర్స్మెంటు, విజిలెన్స్ సివిల్ సప్లయ్ ఓఎస్డీ శ్రీధర్‌రెడ్డి, సివిల్ సప్లయ్ రిటైర్డ్ ఏఎస్వో సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నూర్ టోల్ ప్లాజా వద్ద ఒక లారీ, చింతలపల్లి వద్ద మరో లారీ, బతుకమ్మ వాగు బ్రిడ్జి వద్ద టాటా ఏస్ ట్రాలీ వాహనం పట్టుకున్నారు. వాటిలోని 615 క్వింటాళ్ల బియ్యంతోపాటు వాహనాలను స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మాట్లాడుతూ పట్టుకున్న మూడు వాహనాలను జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించామని తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నందుకు 6ఏ కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు శ్రీనివాస్ రావు, మంచిర్యాల ఏఎస్వో వేణుగోపాల్, డీటీ ఎన్ఫోర్స్మెంట్ పోచయ్య పాల్గొన్నారు.

## గంగాపూర్ జాతర ఆదాయం..

# రూ.44.07 లక్షలు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

గంగాపూర్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి జాతర హుండీని శుక్రవారం లెక్కించగా, రూ.44.07 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో చీఫ్ ఫెస్టివల్ అధికారి వేణుగోపాల్ గుప్తా, ఈవో బాపిరెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్టారు. వేలం ద్వారా రూ.20.29 లక్షలు, జాతర ద్వారా టికెట్ల విక్రయం ద్వారా రూ.7.12లక్షలు, కేశ ఖండనం టికెట్ల ద్వారా రూ.4,880, స్వామి వారి కల్యాణం ద్వారా (రూ.12,276, కల్యాణం కట్నాల ద్వారా రూ.46,770తో పాటు హుండీ రూ. ద్వారా .16.01 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వెల్లడించారు. మొత్తంగా జాతర ద్వారా ఆలయానికి రూ.44.07 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఆలయానికి రూ.7.73లక్షల అదనపు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.



## ప్రతిపక్షాల తప్పుడు

# ఆరోపణలు తిప్పికొట్టాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్



**ఉట్నూర్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో పార్టీ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ, స్థానిక ఎన్నికలపై చర్చించారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో

# మౌలిక వసతులను కల్పించాలి

### వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా



**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రభాత సమాచారం)**

సమగ్ర శిక్ష, పిఎం.శ్రీ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులను కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన సమగ్ర శిక్ష, పి.ఎం.శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, పాఠశాలల్లో అవసరమగు మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలకు విడుదలైన నిధులు, నిధులతో చేపట్టిన పనులు, మిగిలి ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో సివిల్ వర్క్స్, క్రీడా సామగ్రి, విద్యార్థులచే పలు కార్యక్రమాల నిర్వహణకు ఈ నిధులను వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పి ఎం సమగ్ర శిక్ష నిధుల ద్వారా ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్రీడోపకరణాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేలా ప్రత్యేక సామగ్రి కొనుగోలు చేయాలన్నారు. సమగ్ర శిక్ష, పీఎం.శ్రీ నిధులను వినియోగిస్తూ పాఠశాలల్లో పలు రకాల ప్రత్యేక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈవో రామారావు, ఏఎస్‌సి లింబాద్రి, విద్యాశాఖ అధికారులు రాజేశ్వర్, వెంకటరమణ, శ్రావణిలు, నర్సయ్య, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

